# సముద్రాల మరియమ్మ సంతాపసభ

**రేపల్లె, 13-12-15 :**

సిపిఐ(ఎం-ఎల్) నాయకులు కా॥ సముద్రాల లాజరస్ జీవిత భాగస్వామి సముద్రాల మరియమ్మ 3-12-15న రేపల్లెలో మరణించారు. సిపిఐ(ఎం-ఎల్) గుంటూరుజిల్లా సీనియర్ నాయకులు కా॥ ముత్తిరెడ్డి శ్రీరాములు 13-12-15న జరిగిన ఆమె సంతాపసభలో కా॥ మరియమ్మ ఫోటోకు పూలమాల వేసి జోహార్ల ర్పించారు. పార్టీ కామ్రేడ్స్‌కు ఆమె అందించిన తోడ్పాటును, సహకారాన్ని గుర్తుచేసుకున్నారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.

సిపిఐ(ఎం-ఎల్) జిల్లా నాయకులు కా॥ సింహాద్రి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మరియమ్మ గారు కా॥ లాజరస్‌కు పార్టీ కార్యకలాపాల నిర్వహణలో అండగా నిలబడటమేకాక కార్యక్రమాలకు వారి ఇంటిని కేంద్రంగా చేసుకున్న సందర్భంలో కూడా కామ్రేడ్స్ అందరినీ అమ్మలాగా ఆదరించారని గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఇంకా కామ్రేడ్స్ దొంతు శ్రీనివాసరావు, వెంకట్రావు, ఎం. శోభారాణి, నరసింహా రావు, ఎం. రాజేశ్వరి, ఎం. మధుసూధనరావు మరియు లాజరస్ కుటుంబసభ్యులు పాల్గొని ఆమెతో అనుబంధాన్ని గుర్తుచేసుకొని జోహార్లర్పించారు.

ooooo